
గణనాథులకు స్వాగతం పలుకుతున్న ఎంపీ ఈటల


ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద రాంచందర్‌రావు


మాల్ మైసమ్మ టెంపుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


కాప్రా చెరువు వద్ద..

గంగమ్మ ఒడికి గణనాథుడు

తెల్లవారుజాము వరకు నిమజ్జనాలు

రికార్డు స్థాయిలో లడ్డూ వేలం

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరాయి. 11 రోజులు వాడవాడలా పూజలందుకున్న గణనాథుల నిమజ్జనం మల్కాజిగిరి సఫిల్‌గూడ నిమజ్జనఘాట్, బండచెరువు పాండ్ తదితర చెరువులు, బేబిపాండ్స్ వద్ద నిమజ్జనాలు జరిగాయి. సాయంత్రం నుంచి మొదలైన నిమజ్జన ఘట్టం తెల్లవారుజాము వరకు కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి గణనాథులు ఊరేగింపుగా నిమజ్జనానికి తరలివచ్చారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం


స్వాగత వేడుకల్లో పాల్గొన్న నేతలు


నాచారంలో గణనాథుడిని దర్శించుకున్న పాతగాని గోపాల్‌గౌడ్


నెహ్రూనగర్‌లో ప్రత్యేక పూజల్లో ఎడ్ల వెంకటేష్


కాప్రా చెరువు వద్ద భక్తుల కోలాహలం


క్రేన్‌లో నిమజ్జనానికి..


కోళ్ల వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో..

లడ్డూ అదరహో!

గణనాథుల వద్ద జరిగిన లడ్డూవేలం పాటలో స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులు సంతోషంలో మునిగిపోయారు. అల్వాల్ మంగాపురం కాలనీలో చిన్న లడ్డూని మునుగోటి శైలజ రూ.2,36,116కు దక్కించుకున్నారు. హెచ్‌ఎంటీ ఆఫీసర్స్ కాలనీ లడ్డూ వేలంలో జి.వనితామహేందర్ రెడ్డి రూ.2,79,000కు కైవసం చేసుకున్నారు.


లడ్డూ ప్రసాదంతో వనితామహేందర్‌రెడ్డి


రూ.1,15,000లకు లడ్డూను దక్కించుకున్న శ్రీనివాస్‌రెడ్డి


రూ.4,17,511కి గన్నమనేని గోపాల్‌రావు


రూ.2,05,000లకు దక్కించుకున్న నిరంజన్


మల్లాపూర్‌లో రూ.1,40,000లకు ప్రవీణ్‌యాదవ్


నాచారం సాయినగర్‌లో రూ.1,08,000లకు సోమభావనగౌడ్


నెహ్రూనగర్‌లో రూ.71,000లకు మనీష్‌ప్రియాంక


నేతాజీ అసోసియేషన్ లడ్డూ రూ.65 వేలకు శేఖర్

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం


తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

మల్లాపూర్: తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లిని అవమాన పరిచారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయం వద్ద తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ తల్లిని అవమానపరిచారని అభిప్రాయపడ్డారు. బీఆర్‌ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి క్రీడాపోటీలు

కుషాయిగూడ: కీసర జోనల్ స్థాయి క్రీడా పోటీలు కుషాయిగూడలో జెడ్పీ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించే ఈ క్రీడల్లో కాప్రా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గుర్తింపు పొందిన ప్రైవేటు స్కూల్స్ పాల్గొనవచ్చని ఎస్‌జీఎఫ్ జోనల్ సెక్రటరీ ప్రభాకర్ తెలిపారు. 14 నుంచి 17 ఏళ్లున్న విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనేందుకు అర్హులని ప్రకటించారు. ఆసక్తిగల క్రీడాకారులు ఒరిజినల్ బోనాఫైడ్‌తో పాటు పీఈఎన్ నంబర్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను ఈనెల 19న ఉదయం 9 గంటలకు కుషాయిగూడ జెడ్పీ స్కూల్‌లో అందించాలని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 9948263609.

భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గోపూజ



కాప్రా: భాగ్యనగర్ ఉత్సవ సమితి కాప్రా డివిజన్ కన్వీనర్ రేగళ్ల సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాప్రాలో గోపూజ నిర్వహించారు. అనంతపద్మనాభ చతుర్ధి సందర్భంగా లోకకల్యాణార్థం అశోక్ మణిపురికాలనీ లలితాదేవి ఆలయం, నేతాజీనగర్ చౌరస్తాలో గోపూజ నిర్వహించినట్లు చెప్పారు. ఉత్సవ సమితి సభ్యులు కమల్‌పంత్ తల్లావజ్జుల, కొప్పుల కుమార్, భానుమతి, అమిత్, గీతాగురు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని జన్మదిన వేడుకలు


మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రారావు, బీజేపీ నేతలు

గౌతంనగర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను మంగళవారం సాయినగర్‌లో గౌతంనగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మాశెట్టి అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు హాజరై కేక్‌కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. బీజేపీ నేతలు శ్రీనివాస్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం..

మల్కాజిగిరి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకుడు బక్క నాగరాజు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి పండ్లు పంపిణీ చేశారు. నాయకులు నర్సింహగౌడ్, విఠోబా, వరలక్ష్మి, దేవదాసు, వెంకట్ పాల్గొన్నారు.



ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు. గాంధీభవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవ వేడుకలకు ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం


అల్వాల్ సర్కిల్‌లో డీసీ శ్రీనివాస్‌రెడ్డి


జాతీయ జెండాను ఎగుర వేస్తున్న మేయర్ అజయ్‌యాదవ్


గాంధీభవన్ వద్ద బోనగిరి సురేష్‌యాదవ్


అల్వాల్‌లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

స్వచ్ఛతా హీ సేవా ప్రారంభం

మేడ్చల్ : మున్సిపాలిటీలో అక్టోబర్ 2 వరకు నిర్వహించే 'సచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలను మేడ్చల్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ దీపికానర్సింహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ప్రతిజ్ఞ, మనవహారం, సెల్ఫీపాయింట్, విద్యార్థులకు పోటీలు, స్వచ్ఛత రస్వర్థాలు వేసే ప్రాంతాలను గుర్తించి వాటిని శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో వాల్‌పోస్టర్లు విడుదల చేసి ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ నాగిరెడ్డి, ఎన్విరాల్‌మెంట్ ఈఏ జ్ఞానేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

కీసర: నాగారం పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మంగళవారం ప్రారంభించారు. వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోచారం: పరిశుభ్రతే సేవ అనే నినాదంతో స్వచ్ఛతా హి కార్యక్రమాన్ని పోచారం మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ కొండల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 17 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. స్వచ్ఛంద సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు.వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు



అల్వాల్: విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం అల్వాల్ విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో యజ్ఞ మహోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం సభ్యులు సురేష్, ప్రభాకర్, బాలాచారి, ప్రదీప్‌కుమార్, రమేష్, మనోహర్, హరినాథ్, లక్ష్మీనారాయణ, జనార్దన్, నిఖిల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సుకే విశ్మకర్మ యజ్ఞం

బోడుప్పల్: ప్రజలు సుఖసంతోషాలు, ఆనందంగా ఉండేందుకు విశ్వకర్మ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా విశ్వకర్మ సంఘం అధ్యక్షులు దేవరకొండ వీరాచారి అన్నారు. బోడుప్పల్‌లో మంగళవారం నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని


విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న దేవరకొండ వీరాచారి

మాట్లాడుతూ.. మానవ మనుగడకు అవసరమైన పనిముట్లను అందించినట్లు వెల్లడించారు. విశ్వకర్మ భగవానుడి జయంతి యావత్ మానవాళికి పండుగ రోజు అన్నారు. బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి కిషన్ చారి, ఉపాధ్యక్షులు నాగభూషణంచారి, భిక్షమాచారి, కోశాధికారి నర్సింహాచారి, ప్రభాకర్‌చారి, యాదగిరిచారి, దేవరకొండ వెంకటాచారి పాల్గొన్నారు.

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్‌లో కాప్రా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల నర్సింహాచారి, గొలికర్ శివ, సత్తమ్మ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. హబ్సిగూడలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలకు ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం


పటేల్ విగ్రహం వద్ద కార్పొరేటర్ శ్రవణ్


ఏఎస్‌రావునగర్‌లో..


చర్లపల్లి డివిజన్ చక్రీపురంలో..


అల్వాల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో..


తెలంగాణ విమోచన దినోత్సవంలో బీజేపీ నేతలు


హబ్సిగూడలో..